

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# పి4 విధానంతో పేదలను ధనికులుగా మార్చేలా సీఎం కృషి : ఎమ్మెల్యే



**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్ర బాబునాయుడు కృషి చేస్తున్నారని కోవూరు శాసనస భ్యురాలు వేమి రెడ్డిప్రశాంతిరెడ్డి కొని యాడారు.బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, నియోజకర్గంలోని తహసిల్దార్లు,ఎంపిడిఒలతో కలిసి ఆమె సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గోన్నారు. సిఎం చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలను సోమవారం అమరావతి సచివాలయం నుండి సిఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభించారని ఆమె తెలిపారు.. ఈకార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాళెంలోని మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గతంలో విజన్ 2020 ను ఏవిధంగా అమలు చేశారో నేడు స్వర్ణాంధ్ర 2047ను అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. 10 సూత్రాల ద్వారా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తు న్నారని వివరించారు. ఈక్రతువులో ఎంపిలు,ఎమ్మెల్యేలు అందరిని బాగ స్వాములను చేస్తు న్నారని అన్నారు. ఐదు మంది బృందంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. సచి వాలయం దగ్గరే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరికేలా చేయనున్నారని అన్నారు. ఆయా నియెజ కవర్గాల ప్రజల అవసరాల మేరకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అందరు కలిసి ఐకమత్యంగా ఈవిజ న్‌ను ముందుకు తీసుకెళ నున్నామన్నారు. ఈకార్యక్రమంలో బుచ్చి మున్సిఫల్ చైర్‌పర్సన్‌తోపాటు ఐదు మండలాల తహసిల్దారులు, ఎంపిడిఒలు మున్సి ఫల్ కమీషనర్ బాలకృష్ణా, నియోజకర్గం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు నగర వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, మై నార్టీ నాయకులు పఠాన్ మహబూభాషా ,కౌన్సి లర్‌ర హమత్,కోటంరెడి లలితారెడ్డి, శ్రీదేవి,టిడిపి నగర్‌అధ్యక్షులు గుత్తా శ్రీని వాసులు, కౌన్సిలం జూగుంట కళ్యాణ్, బెళ్ళం మల్లారెడ్డి టిడిపినాయకులు పాల్గోన్నారు.



# మున్సిఫల్ కమిషనర్ నేతృత్వంలో యోగాంధ్ర

**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కమిషనర్ బాలకృష్ణ నేతృత్వంలో యోగాంధ్ర ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యోగాంధ్ర కార్యక్రమం చాలా అద్భుతమైనదని చెప్పారు.ప్రతి ఒక్కరురోజుకి ఒక గంట సేపు యోగా చేయాలని ఆయన సూచించారు. మున్సిఫల్,సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.




# క్రమశిక్షణ, అంకితభావం, సంకల్పంతో ఉన్నత లక్ష్యాలు

- ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులను ప్రోత్సహించిన సీఎంకు ధన్యవాదాలు
- మంత్రి నారా లోకేష్ సరికొత్త ఆలోచనలతో విద్యా వ్యవస్థలో మార్పులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- అంధ విద్యార్థుల ఉన్నతవిద్యకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపీ భరోసా




**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 9, ప్రభాతవార్త** విద్యార్థులందరూ క్రమశిక్షణ, అంకితభావం, సంకల్పం అనే మూడు సూత్రాలను శ్రద్దాసక్తులతో ఆచరించి ఉన్నత లక్ష్యలు అందుకోవాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కస్తూరిదేవీ గార్డెన్స్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా పురస్కారాల ప్రదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు,కావలి ఎమ్మెల్యేలు ప్రశాంతిరెడ్డి, దగుమాటి కృష్ణారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్, నగర మేయర్ స్రవంతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని పదోతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 250 మంది, ఇంటర్‌లో 34మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20వేలు విలువ గల చెక్కు, మెడల్, సరిఫికెట్లను అతిథులు ప్రదానం చేశారు.

**ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సరికొత్త ఆలోచనలతో విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులను సత్కరించి ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని, గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబుకు ఎంపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది విద్యార్థులకు ఒక స్పూర్తిని కలిగించే మంచి కార్యక్రమమన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు



మంచి పౌష్టికాహారం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. తమ తల్లిదండ్రులను ఆశలను నెరవేర్చేందుకు ప్రణాళికాబద్దంగా ముందుకుసాగాలన్నారు.

**- అంధ విద్యార్థుల ఉన్నత విద్యకు ఎంపీ భరోసా..**

జిల్లాలోని భవిత కేంద్రాల ద్వారా విద్యనభ్యసించిన టెన్త్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన అంధ విద్యార్థులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వీరి ఉన్నతవిద్యకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఇంకా దివ్యాంగ విద్యార్థులు ఎవరైనా ఉన్నత విద్య అభ్యసించాలంటే తమ ఫౌండేషన్ తరపున సహకారం అందిస్తామని చెప్పారు.

**- కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ..** విద్యార్థులందూ సానుకూల దృక్పథంతో ఉన్నత స్థానాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విజయాన్ని ప్రభుత్వం గుర్తించి అభినందించం చాలా సంతోషకరమైన విషయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధిని సీఎం సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. విద్యావ్యవస్థను మంత్రి నారా లోకేష్ పునర్నిర్మాణం చేసి సరికొత్త ఆలోచనలతో మంచి సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ, పోటీతత్వంతో తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.

**- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ** రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనేక విప్లవాత్మక నిర్ణయాలు రాబోయే రోజుల్లో విద్యార్థుల భవిష్యత్‌కు మంచి బాటలు వేస్తాయని చెప్పారు. స్వర్ణాంధ్ర 2024 పేరుతో రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకొస్తున్న సంస్కరణలు వారి కలలను సాకారం చేస్తాయన్నారు. విద్యార్థులందరూ తమ భవిష్యత్‌ను తామే అందంగా తయారు చేసుకోవాలని, ఈ దిశగా కష్టపడి విద్యనభ్యసించాలని సూచించారు.

**- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ..** జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని విద్యార్థులు రాణించాలని సూచించారు. జిల్లాలో విద్యార్థుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని చెప్పారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 2 వేల స్టూడెంట్ కిట్స్ సిద్ధం చేశామని, త్వరలోనే వీటిని పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కంప్యూటర్, మ్యాథ్స్, ఇంగ్లీషు ల్యాబ్‌లను ఎంపిక చేసిన పాఠశాలల్లో సిద్ధం చేసినట్లు చెప్పారు. పిఎంశ్రీ పథకం ద్వారా కేంద్రప్రభుత్వ సహకారంతో పాఠశాలలో మౌలికవసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం ద్వారా విద్యార్థులకు పోషక విలువలుగల పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 12 కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయాల్లో సుమారు 3200 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారని, 38 భవిత కేంద్రాల ద్వారా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు విద్యనందిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభా పురస్కారాల పేరుతో అత్యంత ప్రతిభ గల విద్యార్థులను సత్కరిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకుని భావిభారత పౌరులుగా తల్లిదండ్రులకు, పాఠశాలలకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఇన్‌చార్జి కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు,సమగ్రశిక్ష ఏపీసీవెంకటసుబ్బయ్య, జిల్లా వృత్తివిద్య అధికారి మధుబాబు, ఇంటర్‌మీడియట్ అధికారి వరప్రసాద్‌రావు, విద్యాశాఖ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ ర్యాంకర్లను అభినందించిన నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి



**నెల్లూరు.జూన్9 ప్రభాతవార్త-విద్య** తమ విద్యార్థులు ఎప్‌సెట్‌లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమంగా నిలువటం సంతోషంగా ఉందని నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక హరనాథపురం నారాయణ కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర స్థాయిలో ఇంజనీరింగ్, అగ్రికల్చరల్ విభాగంలో తమ విద్యార్దులు 1,2,5,7,10 సాధించి జయకేతనం ఎగురవేశారన్నారు. అలాగే తమ ఐఐటి అకాడమి విద్యార్దులు అగ్రికల్చరల్ విభాగంలో ఎన్‌వి.కెవిన్ 24వ ర్యాంకు,డి.ప్రనీత్ కళ్యాణ్ 116 ర్యాంకు, నిఖిల 170వ ర్యాంకు, లలిత్ శ్రీహాసన్ 171, సాధించగా 100లోపు ఒక్క విద్యార్థి, 500లోపు 18మంది, 1000లోపు 28మంది, 5000లోపు 82మంది, సాధించటం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పూర్వజ్ 84 వ ర్యాంకు, హేమంత్‌సాయి 90వ ర్యాంకు, కే.అశ్రిత్ 105వ ర్యాంకు, మధుకిరన్135వ ర్యాంకలను సాధించటం జరిగిందన్నారు. 100లోపు ర్యాంకులను ఇద్దరు, 500లోపు 8 మంది,1000 లోపు 11మంది, 5000 లోపు 1038మంది, రాష్ట్ర ర్యాంకులను సాధించాన్నారు. తమ విద్యార్దులు ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. . అనంతరం ర్యాంకులు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీన్స్, కోర్ డీన్స్, ప్రిన్సిపాల్స్ ,విద్యార్దుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో నెల్లూరు సిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా



- నెల్లూరు బాలాజీ నగర్‌లో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి నారాయణ
- స్పెషల్ డ్రైవ్‌తో ఎప్పటికప్పుడు కాలువల్లో పూడికతీత
- నెల్లూరు మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేసిన మంత్రి నారాయణ
- తనకు సంతృప్తినిచ్చిన ఆ రెండు అభివృద్ధి పనులు
- రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి
- గత ప్రభుత్వ వైఖరిపై తనదైన శైలిలో మంత్రి మండిపాటు

**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరులోని సైడ్ డ్రైన్లలో పూడికతీత పనులపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందు కోసం సిటీలోని అన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.ఈ క్రమంలో బాలాజీ నగర్ మసీదు సెంటర్‌లో సైడ్ డ్రైన్ల పూడిక తీత పనులను ఏ విధంగా చేపడుతున్నారో సోమవారం ఉదయాన్నే మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. పూడికతీత పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరులో స్పెషల్ డ్రైవ్ ద్వారా కాలువలోని పూడిక తీతను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే గత ఐదేళ్లలో గత ప్రభుత్వం ఇందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో డ్రైన్స్‌లో సిల్ట్ పేరుకుపోయిందన్నారు. దీంతో వర్షాకాలంలో కాలువల్లో నీరు వెళ్లక ఇబ్బందులు తలెత్తేయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రాగానే ప్రత్యేక ప్రణాళికతో పూడిక తీత పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు 50 కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల్లో సిల్ట్ పనులు జరుగుతున్నాయన్నారు. నెలాఖరు కల్లా నెల్లూరులో పనులు పూర్తి అవుతాయని చెప్పారు. పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందు కోసం అవసరమైన చోట క్రొత్త డ్రైన్స్ నిర్మిస్తామని తెలియజేశారు. ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు టెండర్లు పిలివబోతున్నామని చెప్పారు. ఖజానా ఖాళీగా ఉన్న ప్రజోపకర పనులు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్‌పై దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రంపై 85 లక్షల టన్నుల చెత్త, ఒక్క నెల్లూరు పైనే 10 లక్షల టన్నుల చెత్తను వైఎస్సార్‌సీపీ వేసి వెళ్లిందని ఎద్దేవ చేశారు. అక్టోబర్ రెండు కల్లా చెత్తను తొలగించాలని సీఎం ఆదేశించారని మంత్రి నారాయణ తెలియజేశారు. చెత్త రీసైక్లింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. డంపింగ్ యార్డుల్లో చెత్తను తొలగించి చక్కటి పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పినాకిని పార్కులో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు శాశ్వత పట్టాలు, వీఆర్సీ హైస్కూల్ ఆధునీకరణ తనకు సంతృప్తి నిచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. మరో నాలుగు స్కూల్స్‌ని వీఆర్ హైస్కూల్ తరహాలో చేసేందుకు నాలుగు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. నెల్లూరులో పుట్టి పెరిగి ఉన్నత స్థాయిలో ఉన్న వాళ్లస్కూల్స్ ఆధునీకరణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీఎం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమానికి మార్గదర్శకులు చేయూత నివ్వాలన్నారు. కొద్దిగా ఓపిక పడితే హామీలన్నీ నెరవేరుస్తామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. రెండేళ్లలో నెల్లూరు సిటీని పర్తి స్థాయి అభివృద్ధి చేస్తానని మంత్రి ఘంటాపథంగా చెప్పారు. 123 మున్సిపాలిటీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య కుమార్‌రెడ్డి, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్ వెంకటేశ్వర్లురెడ్డి, టీడీపీ డివిజన్ ప్రెసిడెంట్ అమ్మా పెంచల్ చౌదరి, కోఆర్డినేటర్ గౌతం, ప్రియాంక, సిటీమహిళా అధ్యక్షురాలు కళ్యాణి,మాజీ కార్పొరేటర్లు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యే ఉన్నత శిఖరాలకు నాంది

## - మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 9 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఇటీవల విడుదలైన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆకాంక్షించారు.మన భవిష్యత్తు ఎదుగుదలకు నేటి విద్యే నాంది అని తెలియజేశారు.విద్య వల్ల గౌరవం లభిస్తుంది అని తెలియజేశారు.ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదివి తమ ఊరికి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఇటీవల ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు శాలువాలతో సత్కరించి నగదు బహుమతి అందజేశారు.

# ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 383 అర్జీలు

## అర్జీల పరిష్కరించాలని చర్యలు

## - డీ ఆర్ ఓ ఉదయ భాస్కర్ రావు



**నెల్లూరు కలెక్టరేట్,జూన్ 9,ప్రభాత వార్త** ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పిడి గంగాభవాని, హౌసింగ్ పిడి వేణుగోపాల్, జిల్లా సర్వే అధికారి నాగశేఖర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆ ర్‌వో మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని సూచించారు.

**- ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 383 అర్జీలు** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి 383 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 132, మున్సిపల్‌శాఖకు సంబంధించి 35, సర్వేకు 28, పంచాయతీ రాజ్ శాఖకు 34, పోలీసుశాఖకు 63, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 16 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 9 ప్రభాత వార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కమిషనర్ వై.ఓ నందన్ అన్ని విభాగాల అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ ఓ.వై.నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను నిర్దేశించిందని తెలిపారు. నూతన బ్లాక్ లలో గృహాల నిర్మాణం పనులను వేగవంతం చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలను మంజూరు చేయనున్నామని తెలిపారు. గృహాల కోసం లబ్ధిదారులు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బ్యాంకు రుణాల కారణంగా గృహాలను రద్దు చేసిన వారికి, వారి కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి గృహాలను మంజూరు చేస్తు న్నామని తెలిపారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా నెల్లూరులోని వెంకటేశ్వరపురం, పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణాలలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి కేవలం రెండు రూపాయలకే 20 లీటర్ల స్వచ్ఛమైన మినరల్ వాటర్ తాగునీటిని అందజేస్తున్నామని తెలిపారు. అన్ని డివిజన్లో అతి త్వరలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంభందించి రోడ్లు, డ్రైనుకాలు వల నిర్మాణం, సివిల్ వర్కులు, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను అందుకున్నామని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్‌ఎత్తివేత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని, ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్-7, హౌసింగ్-47, టౌన్ ప్లానింగ్-10, రెవెన్యూ-2, పబ్లిక్ హెల్త్-4, ఏపిసిఒ ఎస్-6, అకౌంట్ సెక్షన్3-, మొత్తం 79 ఫిర్యాదులనుఅందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ హిమబిందు, మేనేజర్ రాజేశ్వరి, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మనుబోలు జూన్ 9 ప్రభాత వార్త :** ప్రముఖ చానల్‌లోని డిబెట్‌లో రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అని సంబోధించారని రాజధాని మహిళలను అవమానించారని మనుబోలు పోలీస్‌స్టేషన్‌లో మహిళలు ఫిర్యాదు చేశారు. టిడిపినాయకులు మరియు మహిళలు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతు ప్రముఖ టివి చానల్‌లో కొమ్మినేని శ్రీనివాస్ సమక్షంలో జర్నలిస్టు కృష్ణంరాజు ఎంతో చారిత్రాత్మక చరిత్ర ఉన్నటువంటి మరియు నవ్యాంధ్ర ప్రజల కలల రాజధాని అయినటువంటి అమరావతి రాజదానిని వేశ్యల రాజదాని అని సంబోందించి మహిళల శీలసహనం చేశారని ఆ వ్యాఖ్యాలను ఖండిస్తు మహిళల ఆద్వర్యంలో టిడిపినాయకులు మనుబోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాజదాని నే కాకుండా మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడి అవమానించిన వారిపై చట్ట పరమైన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ,గాలి రామకృష్ణారెడ్డి, కలిపి వేణురెడ్డి,సాని వెంకటరమణయ్య, విందోటి బాస్కర్‌రెడ్డి, శివుడు రాజాగౌడ్ రాయపాటి కిరణ్‌కుమార్ ,బండికట్టు రవి,మరియు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## ఉపాదిహామి పనులను పటిష్టంగ అమలుపరచాలి



**జలదంకి, జూన్9, ప్రభాతవార్త:** మహాత్మాగాంది జాతీయ ఉపాదిహామి పనులను మరింత పకడ్బందీగ అమలు పరచాలని డిమాండ్‌చేస్తు వ్యవసాయ కార్మికసంఘం ,రైతుసంఘం ఆద్వర్యంలో సోమవారం తహసిల్‌దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మికసంఘ జిల్లా నేత తాళ్ళూరు మాల్యాద్రి, రైతుసంఘనేత గడ్డం మాల్యాద్రి. బి సుజాత, వెంకటస్వామి, వెంకారెడ్డి, లక్ష్మీరెడ్డి, పెనుమాల శ్రీనివాసులు తదితరులు తహసిల్‌దార్‌కు మండలంలో పనుల స్థితిగతులను వివరించారు. అదేవిదంగ కూలీలు పడుతున్న కష్టాలను తెలియజేశారు. ప్రధానంగ ఏడాదికి రెండొందల రోజులు పనితో పాటు రోజుకు 600రూపాయలు కూలి ఇవ్వాల్సి వుందని తెలిపారు. వేసవిలో మజ్జిగ, మంచినీళ్ళు, టెంట్లు ఏర్పాటుచేయాలని కోరారు. ప్లే స్లిప్పులు ఇచ్చి వారం, వారం వేతనం అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గత ఆర్దిక సంవత్సరంలో చివరి రెండు వారాలు రోజువారి కూలి 60రూపాయలు మాత్రమే దక్కిందని దీనిపై విచారణ చేయించాలని విజ్ఞప్తిచేశారు. మండలంలోని కేశవరం గ్రామంలో పదేళ్ళనుంచి పనులు కల్పించలేదని తక్షణమే ఆగ్రామంలో పనులు కల్పించి కూలీలను ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. స్పందించిన తహసిల్‌దార్ ప్రమీల తప్పకుండ సంబందిత శాఖ దృష్టికి తీసుకుపోయి పరిష్కార చర్యలు చేపడతామని హామీయిచ్చారు.

## ప్రేమికులపై దాడి



**కలిగిరి, జూన్09, ప్రభాతవార్త;** ప్రేమించుకున్న ఇద్దరు ప్రేమికులు దేవుని సన్నిదిలో పెళ్లి చేసుకొని తిరిగి వస్తుండగా దారికాచి ప్రేమికులపై దాడి చేసిన సంఘటన మండల కేంద్రమైన కలిగిరిలో చోటు చేసుకుంది. బాదితులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలమేరకు నెల్లూరు లోని ఓ కాలేజీలో 'లా' చదువుతున్న ఇద్దరు యువతీ యువకులు గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఈ విషయం ఇళ్లల్లో తెలిస్తే తమ ప్రేమను ఒప్పుకోరనే భయంతో సోమవారం ఉదయం భైరవ కోనలో పెండ్లి చేసుకొని తిరిగి వస్తుండగా అమ్మాయి తరపు బందువులు కలిగిరిలో కాపుకాసి అబ్బాయిపై కర్రలతో దాడి చేశారు. ఆసమయంలో కలిగిరి హైస్కూల్ ఆవరణంలో ఆడుకుంటున్న యువకులు అడ్డుతగిలి వారివురినీ కాపాడారు. బాదితులు కలిగిరి పోలీసులను తమకు రక్షణ కల్పించాలని ఆశ్రయించారు.

## శకునాలపల్లి ఫారెస్ట్ బీట్ అధికారి లీలలు



**ఉదయగిరి, జూన్ 9, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని శకునాలపల్లి బీట్ అధికారి పి. భానుతేజ అక్రమాలు సోమవారం తేటతెలమయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ శకునాలపల్లి వీఎస్ఎస్ జామాయిల్ చెట్లను నరికి అక్రమంగా తరలించారని రేంజ్ అధికారి బీఎస్ కుమార్ రాజాకు వీఎస్ఎస్ సభ్యులు ఫిర్యాదు జామాయిల్ తన ట్రాక్టర్ ద్వారానే తరలించిన మాట వాస్తవమేనని అటవీ అధికారులు ఎదుట లిఖితపూర్వకంగా ఒప్పుకున్న దేవమ్మచెరువు ప్రాంతానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సోమవారం ఉదయగిరి అటవీశాఖ కార్యాలయానికి వీఎస్ఎస్ సభ్యుఉ వచ్చి లిఖితపూర్వకంగా ఎఫ్‌బీఓ పై ఫిర్యాదు నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఎఫ్ఆర్ఓ తెలిపారు.

## యోగాతో మెరుగైన జీవన విధానం




**వింజమూరు, జూన్ 9, ప్రభాతవార్త :** సమాజంలోని అన్ని వయసులో వారికి యోగాన్ని చేరువ చేసి మెరుగైన జీవన విధానం అలవాటు చేయడమే యోగాంధ్ర లక్ష్యమని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా సోమవారం వింజమూరులో ఎంపీడీఓ కే. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అన్ని శాఖల అధికారుల సిబ్బందితో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల సిబ్బందితో యోగాసనాలు వేయించారు. ఆసనాలు ఎలా వేయాలి ఏ విధంగా చేయాలి అని ఆయన ప్రత్యక్షంగా చేసి చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీనమైనటువంటి ఒక శారీరకమైన పక్రియగా ఆయన తెలిపారు. యోగా చేయడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందని, శరీర అవయవాలన్నీ సక్రమమైన పద్ధతిలో సకాలంలో స్పందిస్తాయని ఒత్తిడిని జయించవచ్చునని ఆయన తెలిపారు. ప్రాచీన కాలంలోనే యోగులు ఋషులు ఈ యోగాలోని అనేక అంశాలైన ప్రాణాయామము ధ్యానము మొదలైనఅంశాలపై దృష్టి కేంద్రీకరించి వాటిపై పట్టుసాధించిన వారేనని ఆయన అన్నారు. మానవుడు రోజులో కనీసం కొంత సమయమైనా యోగాకు వినియోగించాలని తెలిపారు. యోగా ఒంటికి మంచిదిగా ఉంటుందన్నారు. దినసరి కార్యక్రమాలలో ఒత్తిడి ఉన్నందువల్ల ఏ పని చేయలేకపోవడం నీరసించి పోవడం జరుగుతుందని అలాంటిది యోగా వల్ల దూరం చేయవచ్చునని తెలిపారు. అలాగే విశ్రాంతి డీఎం అండ్ హెచ్ఓ మాశిలామణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాను అభ్యసించినట్లయితే వారి జీవతం ఆనందమయంగా ఉంటుందన్నారు. అలాగే యోగాలో భాగమైన ధ్యానము సూర్య నమస్కారములు చేసినట్లయితే మానసిక ఉల్లాసం కలిగి జీవితంలో మనము చేయాల్సిన కార్యక్రమాలను సకాలంలో సక్రమంగా చేయగలమని ఆయన తెలిపారు. మన శరీర అవయవాలు సరైన మార్గంలో సక్రమంగా ఉండాలంటే ఒత్తిడి లేకుండా ఉండాలని అందుకు ధ్యానము మార్గంగా పని చేస్తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ యోగాసనములను ప్రణాళిక బద్ధంగా చేస్తూ జీవితాన్ని సుఖమయంగా గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నాయకులు మునిపెంట వెంకట సుబ్బారెడ్డి, దేగ మధు యాదవ్, రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఠాగూర్ పాఠశాల విద్యార్థులకు అవార్డులు

**అనుమసముద్రంపేట, జూన్9, ప్రభాతవార్త:** నెల్లూరు కస్తూరీదేవి గార్డెన్‌లో షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డుల వేడుకను సోమవారం ఘనంగా నిర్వహజంచారు. ఏఎస్‌పేటకు చెందిన ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థులు మూడు ప్రతిభా అవార్డులను అందుకున్నారు. విద్యార్థులకు 20వేల రూపాయల నగదును, సర్టిఫికేట్‌ను, మెడల్స్ బహూకరించారు. ఈ అవార్డులను జాయింట్ కలెక్టర్ , జిల్లా విద్యాశాఖాధికారి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిల చేతులమీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం , విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## మా ఇళ్ల స్థలాలకు రక్షణ కరువయ్యే



**వింజమూరు, జూన్ 9, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు గ్రామ ఎస్సీ కాలనీ వాసులు 43 సంవత్సరాలుగా అక్కడే నివాసం ఉంటున్న ఇంటి స్థలాలు మావి అంటూ కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. స్థానిక ఎమ్మార్వోకి వినతిపత్రం అందించి, మీడియా ముందు వాపోయారు. 43 సంవత్సరాల క్రితం సర్వే నెంబరు 489/2, 3 లలో 4 ఎకరాల 98 సెంట్లు భూమిని అప్పటి ప్రభుత్వం మాకు ఇళ్ల స్థలాలు, స్మశాన వాటికకు మంజూరు చేశారని, అప్పటి నుండి అక్కడే జీవిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ స్థలం మాది అంటూ కొంత మంది వ్యక్తులు, స్మశాన వాటికను ఆనుకొని ఉండే ఖాళీ స్థలాల్లో చెట్లను జేసీబీ సహాయంతో తొలగించడంతో మేము అడ్డుకొని స్థానిక ఎమ్మార్వోకి ఫిర్యాదు చేశామన్నారు. అక్రమంగా ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగాపై అవగాన ర్యాలీ




**అనుమనముద్రంపేట, జూన్ 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనుమసముద్రంపేట ఎంపిడిఓ కార్యాలయం నుండి బస్టాండు వరకు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాస్ ర్యాలీ కార్యక్రమాన్ని సోమవారం ఎంపిడిఓ ప్రసన్నకుమారి , తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది , సచివాలయ సిబ్బంది , ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితోపాటు ప్రజలు యోగా ప్రదర్శనపై నినాదాలు ఇస్తూ మాస్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం వలన శారీరకంగా దృఢంగా ఉండడంతోపాటు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసన్నకుమారి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కస్తూరి, విజయలక్ష్మి, ఎపిఓ శ్రీనివాసరావ్, ఎపిఎం శ్రీనివాసరావ్, హౌసింగ్ ఎఇ వివేక్, ఎఓ రేణుక ,అంగన్‌వాడీ కార్యకర్తలు , ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాపై అవగాహనా ర్యాలీ






**మర్రిపాడు, జూన్9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులో ఎంపిడిఓ నాగేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతిరోజు యోగాచేయడం వలన ఆరోగ్యానికి రాచబాటలు వేయవచ్చున్నారు. ఈర్యాలీని ఎంపిడిఓ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో యోగాపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలలో మానవహారంగా ఏర్పడి యోగాపై ప్రజలకు చైతన్యం కల్పించారు. ఈసందర్భంగా ఎంఎంసి చైర్మెన్ జనార్ధన్ నాయుడు మాటాల్డఉతూ భారతీయ సంస్కృతిలో సాంప్రదాయబద్ధంగా వస్తున్న వ్యవస్థలో యోగా ఒకటన్నారు. మారిన ఆహారపు అలవాట్లు, తీవ్ర ఒత్తిడి మనిషిని శారీరకంగా, మానసికంగా దెబ్బతీస్తున్నాయన్నారు. యోగాద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఓ వెంకటనారాయణ, ఎపిఎం బుజ్జమ్మ, హౌసింగ్ ఎఇ రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, టిడిపి మాజీ మండలాధ్యక్షులు నారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు , ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రవేటు ఎలక్రిషన్ మృతి

**కలిగిరి, జూన్09, ప్రభాతవార్త;** కలిగిరి మండలం పోలంపాడుకు చెందిన ప్రవేటు ఎలక్ట్రిషన్ చామాదల హజరత్తయ్య(50)అనేవ్యక్తి బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. ఆదివారం బార్యతో కలసి అత్తగారింటికి వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో కలిగిరిమండలం, నాగిరెడ్డిపాళెం సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు మృతుని బందువులు తెలిపారు. మృతునికి బార్య, కుమార్తె ఉన్నారు.

## న్యాయం చేయండంటూ వృద్దురాలు పోలీసు స్టేషన్ ఎదుట ఆవేదన



**ఇందుకూరుపేట, జూన్ 9, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు పంచాయతీ పాములవారిపాలెం గ్రామానికి చెందిన వృద్దురాలు షేక్ మస్తాన్‌బి సోమవారం ఇందుకూరుపేట పోలీసు స్టేషన్ వద్ద తన కోడలు తనపై దాడి చేసి వస్తువులు చిందరవందర చేసిందంటూ కన్నీ పర్యంతమైంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. పాములవారిపాలెం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌బికి కొత్తూరులో నివాసముంటున్న ఆమె కోడలుకు ఇంటి వ్యవహారాలలో సివిల్ వివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో కోడలు దౌర్జన్యంగా అత్తపై దాడి చేసి కొట్టినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తన ఇంటికి వచ్చి వాస్తవాలు తెలుసుకున్నప్పటికి దాడి చేసిన వ్యక్తిపై కనీస చర్యలు తీసుకోలేదని పోలీసులు తనకు న్యాయం చేయకపోతే ఇంకెవరు చేస్తారని బావురు మంది ఇరువురి మధ్య సమస్యలు పరిష్కరించాల్సిన ఓ రాజకీయ నేత స్వార్థం కారణంగా తనపై కోడల్ని ఉసిగొల్పడం జరుగుతుందని తెలిపారు. ఆ నేత అండదండలు చూసుకుని తనను మానసికంగా భౌతికంగా వేధిస్తున్నట్లు వృద్దురాలు మస్తాన్‌బి తన బాధను మీడియాతో చెప్పి న్యాయం చేయాలని తనపై దాడి చేసిన కోడలిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వేడుకొంది. కూటమి ప్రభుత్వ పాలకులు స్థానిక నేతలు స్పందించి పేద వృద్దురాలికి తగిన న్యాయం చేయాలని వేడుకొంది. తనపై దాడి చేసి వేధిస్తున్న కోడలిపై పోలీసులు తగిన చర్య తీసుకోవాలి. పోలీసు స్టేషన్ వద్ద తన బాధను వెళ్ళబోసుకుంటున్న వృద్దురాలు మస్తాన్‌బి.

## అసంపూర్తి గా వున్న సచివాలయ భవనం

### డ్రైనేజి లేక రోడ్డుపైకి వచ్చిన మురుగునీరు



**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ పరిధిలోని 13 వ వార్డులో 5 వ సచివాలయం పరిధిలో హోమియో హాస్పటల్ వెనుక అసంపూర్తిగా ఆగిపోయిన సచివాలయ భవనాన్ని కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, జొన్నవాడ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, సచివాలయం సిబ్బందితో కలిపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆప్రాంత వాసులు డ్రైనేజి లేక నానా అవస్థలు పడుతున్నామని రోడ్డుపైకి మురుగునీరు వదలాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. డ్రైనేజి మురుగునీరు రోడ్డుపైన వదలడంతో ఇరుగుపొరుగు వారికి విబేధాలు ఏర్పడి ఘర్షణకు దిగారు. ఈవిషయం తెలుసుకొని నాయకులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు అందరితో మాట్లాడి వారికి సర్ది చెప్పారు. త్వరలో నే కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అలాగే అసంపూర్తి సచివాలయం విషయం కూడా ఆమె దృష్టికి తీసుకొని వెళతామని అన్నారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ కృపాకరం, డిజిటల్ అసిస్టెంట్ చలపతిరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆప్రాంత వాసులు పాల్గోన్నారు.

## చేజర్లలలో యోగాంధ్ర ర్యాలీ




**చేజర్ల జూన్ 9 ప్రభాతవార్త :** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చేజర్ల మండలంలో మండల అధికారులు ప్రజాప్రతినిదులు సోమవారం యోగాంధ్రపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎంపిడిఓ కార్యాలయం నుంది బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం ఈనెల 21 వ తేది ఉండడంతో ప్రతి ఒక్కరు యోగపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓనిర్మలాదేవి, తహసిల్దారు బి మురళీ, ఎంపిడిఓ కార్యాలయం ఏఓ విజయలలితా, తెలుగుదేశం పార్టీనాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డి, టిడిపి మండలాద్యక్షులు షేక్. సిరాజ్‌ద్దీన్, మండల అధికారులు, సచివాలయ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## రాపూరు గ్రంధాలయాధికారిగా అంజయ్య



**రాపూరు, జూన్9ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ గ్రంధాలయం అధికారిగా అంజయ్య సోమవారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తన సొంత గ్రామం ఇదే మండలంలోని గుండవోలు అన్నారు. సొంత మండలంలో విధులు నిర్వహించడం అనందంగా వుందన్నారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా గ్రంధాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపోందించుకోవాలని కోరారు. ఈ గ్రంధాలయాన్ని అభివృద్ధి చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌చే ప్రతిభా అవార్డులు అందుకున్న రాపూరు విద్యార్ధులు



**రాపూరు, జూన్9ప్రభాతవార్త :** ఈ ఏడాది పదవ తరగతి పరిక్షా పలితాలలో ఉన్నత మార్కులు సాధించిన రాపూరు విద్యార్ధులు సోమవారం నెల్లూరులో జరిగిన షైన్ ప్రతిభా అవార్డులను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్, యంపీ చేతుల మీదుగా అందుకున్నారు. రాపూరులోని జిపిఎస్ ఇంగ్లీషు మీడియం విద్యార్ధులు, యూ. సుప్రతీ, వి. గీతిక, ఎస్‌డీ మహ్మద్ షోయబ్, కె. శ్రీనివాసులు, మాధవా ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్ధులు వై. యాసీత శ్రీ శ్రీ, పి. యాస్మీన్, ఐ. చరణ్ లు ఈ అవార్డులు అందుకున్నారు. వీరికి ప్రభుత్వం నుండి ఒక్కోక్కరికి రూ. 20 వేల నజరానా, ప్రశంశా ప్రత్రాలను, మేడల్‌ను ఇన్‌చార్జ్ కలెక్టర్, యంపీలు ఆందజేశారు. మండలం నుండి ప్రతిభా అవార్డులు సాధించిన 7 మంది విద్యార్ధినీ, విద్యార్ధులను పలువురు అభినందించారు.

## గూడ్సురైలు ఢీకోని ఒరిస్సా వాసి మృతి

**రాపూరు, జూన్9ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్ వద్ద గూడ్సు రైలు ఢీకోని ఒరిస్సా రాష్టానికి చెందిన అజయ్ నాయక్(20) ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడు మద్దెలమడుగు లోని ఒక డాబాలో వంట మాస్టర్‌గా పని చేస్తున్నారు. అయితే కుటుంబకలహాలతో ఇతన మృతి చెందినట్లు బావిస్తున్నారు. మృతునికి భార్యా కుమారుడు వున్నాడు. సమాచారం అందుకున్న నెల్లూరు రైల్వే పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రైలు ఢీ కోనడంతో మృతుని శరిరం పలు బాగాలుగా పడిపోయింది.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ సమర్థవంతంగా అమలు

- ఎక్కడా లేని మోడల్ పి4 సరికొత్త విధానానికి శ్రీకారం
- రాష్టంలో పేదల అభ్యున్నతికి బాటలు వేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుంది
- పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి




**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 9, ప్రభతవార్త :** స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలను సోమవారం అమరావతి సచివాలయం నుంచి సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్ నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రఘురామయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా అమలుచేస్తున్న స్వర్ణాం ధ్ర2047 విజన్ యాక్షన్ ప్లాన్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. సరికొత్త ఆలోచనలతో ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో ఒక కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యాలయంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలు కోసం ఎమ్మెల్యేతో పాటు 9 మంది సభ్యులను నియమిస్తున్నట్లు చెప్పారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యేలు మనసుపెట్టి పనిచేస్తే మంచి పేరుతో పాటు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలుచేసి పేదరికాన్ని పారదోలడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం అన్ని నియోజకవర్గాల్లో యాక్షన్ ప్లాన్‌ను రూపొందించినట్లు చెప్పారు. మన జిల్లాలో ఆక్వారంగం బాగుందని, ఈ రంగం అభివృద్ధికి పి4 విధానాన్ని జోడించి అభివృద్ధి చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ దిశగా అడుగులు వేయాలన్నదే స్వర్ణాంధ్ర విజన్‌ప్లాన్ ప్రధాన ఉద్దేశంగా ఎంపీ చెప్పారు. తద్వారా రాష్ట్ర జిడిపి బాగా పెరిగి అన్నిరకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సమాజంలోని ఉన్నతవర్గాల వారు పేదలకు చేయూతనిచ్చి వారికి అండగా నిలిచే గొప్ప కార్యక్రమం పి4 అని ఎంపీ కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎంపీ పిలుపునిచ్చారు.

వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, ALTHAF SHAIK S/o SHUKUR SHAIK R/o 4-3-2-7, Ulavadibba, Somasila Road, Atmakur, Sri Potti Sriramulu Nellore, Andhra Pradesh-524322, declare that name of my father is wrongly written as SUKUR in my 10th Class, 12th Class documents and name of mine and my father is wrongly written as ALTHAF SK and SUKUR in my Graduation Transfer Certificate No.1370 and in my Driving Licence No. AP02620120015014 and name of mine and my father is wrongly written as SHAIK ALTHAF and SHAIK SUKUR in my Birth Certificate No. B-2024:28-15017-000421 and name of my father is wrongly written as SHAIK SUKUR in my Passport No.N5947460. The actual name of mine and my father are ALTHAF SHAIK and SHUKUR SHAIK respectively.

(Ro.No. 9582)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## యోగాంధ్రపైన ర్యాలీ



**బిట్రగుంట జూన్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులో సోమవారం యోగ పైన ప్రజలకు అవగాహన కలిగించేందుకు ర్యాలీ నిర్వహించారు. బోగోలు రైల్వేగేట్ వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. యోగ వల్ల కలిగే ఉపయోగాలు గురించి ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, ఎంఆర్ఓ ఎం. సురేష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి నయీమ్ తాజ్ హుస్సేన్, టీడీపీ మండలకన్వీనర్ ఎం. నాగేశ్వరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువత శిక్షణకేంద్రానికి తాగునీటి సౌకర్యం



**బిట్రగుంట జూన్ 9 ప్రభాతవార్త :** బోగోలు మండలం కప్పరాలతిప్ప వద్ద గిరిజన యువత శిక్షణ కేంద్రానికి తాగునీటి సౌకర్యం కల్పించే పనులను సోమవారం ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. గిరిజన యువత శిక్షణ కేంద్రానికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు 5.50 లక్షలు మంజూరు అయినాయి. తాగునీటి సౌకర్యం కల్పిం చేం దుకు ఏకలవ్యనగర్ నుండి పైపులు వేసే ప్రక్రియను జెసిబి ద్వారా పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల కన్వీనర్ ఎం. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీ బకాయిలు వెంటనే చెల్లించాలి



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలు చేసిన పనులకు 12 వారాలుగా బకాయిలు చెల్లించలేదని, వెంటనే వాటిని చెల్లించాలని కోరుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కోవూరు మండల కమిటీ ఎంపీడీవో శ్రీహరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ ఒకవైపు విపరీతంగా ఎండలు మండుతున్నా కూలీలు పనిచేసే ప్రాంతాల్లో తాగునీరు మెడికల్ కిట్, తదితర వాటిని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ వేసవిలో పనిచేసిన దానికి అదనపు కూలీ కూడా చెల్లించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సకాలంలో కూలీలకు వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు విజయకుమార్, పెద్దబ్బయ్య, సుబ్బారావు, శేషయ్య, జానకిరామయ్య, అఫ్రోజ్, బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఈ వేసవిలో ఎక్కడా కూడా విద్యుత్ అంతరాయాలు కలగకుండా ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి తెలిపారు. కోవూరులోని ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో సోమవారం డివిజన్ పరిధిలోని ఇందుకూరుపేట, రాజుపాలెం, బుచ్చి మండలాలకు సంబంధించిన డీఈలు, ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు అదనపు లోడు తట్టుకోవడానికి 50 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తుందని, దీనిపై వినియోగదారులు అవగాహన చేసుకుని జూన్ 30 వ తేది లోగా ఈ రాయితీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారులు మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యుత్ బిల్లు చివరన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం వలన విద్యుత్ బిల్లులను సంబంధిత వినియోగదారులు సులభంగా చెల్లించుకోవచ్చన్నారు. అదేవిధంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు కుడితిపాలెం, పంచేడు గ్రామాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. అదేవిధంగా బుచ్చి మండలంలో 132కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల సేకరణచేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో వ్యవసాయ కనెక్షన్లు ఎక్కడా కూడా పెండింగ్‌లో లేవన్నారు. ఈ సందర్భంగా ఆయన డీఈల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మధుసూదన్‌రెడ్డి, సతీష్, వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ ఎం. మహేశ్వర్, డివిజన్ పరిధిలోని ఏఈలు, ఓఎన్‌ఎం సిబ్బంది ఉన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతయే శ్రీ కృష్ణుని నిజ జ్ఞానం

– కమిటీ అధ్యక్షుడు జి. పెంచల నరసయ్య




**పొదలకూరు, జూన్ 9, ప్రభాతవార్త :** మనిషి ఎప్పటికీ మారని జీవ కులములో ఎప్పటికీ మారని దైవమతములో ఉన్నాడు అనే సత్యం గ్రహించాలని కమిటీ అధ్యక్షుడు జి. పెంచల నరసయ్య తెలిపారు. సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పొదలకూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని నేదురుపల్లి , వెలుగంటి పాలెం, ప్రభగిరిపట్నం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం మానవుడు ఎప్పటికీ మారని జీవ కులములో ఉన్నాడు ఎప్పటికీ మారని దైవమతంలో ఉన్నాడు. అంటే మనిషి తనకి తెలియకుండానే ఎప్పటికీ మారని కులములో ఎప్పటికీ మారని మతము లో ఉన్నాడని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది. ప్రతి మనిషి అహంతో జీవిస్తూ తాను జీవాత్మనని గ్రహించ లేకున్నాడు. అలాగే అనేక మతాలను సృష్టించుకుని తనది శాశ్వతమైన దైవమతము అని అదే దైవ మార్గమని గ్రహించ లేకున్నాడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక పొదలకూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు జి . పెంచల నరసయ్య గారు, పి. కిషోర్, పి. గాయత్రి, వై. పెంచలయ్య, వై. మాళవిక, బి. కిరణ్, టి భాగ్యమ్మ, ఎమ్ సి సుధాకరాచారి, కె కిష్టయ్య మురగాలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడికి ఆర్థిక సహాయం



**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వడ్డిపాళెం గ్రామంలో చేనేత కార్మికునికి చేనేత కార్మికులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాల కార్పోరేషన్ డైరక్టర్ తాళ్ల నరసింహస్వామి నేతృత్వంలో చేనేత కార్మికుడు అండగుండ శేషయ్యకి 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశం.సురేష్, నారాయణ, చింతలపూడి శ్రీరాములు,వద్ది వెంకటేశ్వర్లు, వడ్డిపాళెం చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిబిరం ముగింపు



**బిట్రగుంట జూన్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లో జిల్లా క్రీడాదారిత సంస్థ ఆదేశాల మేరకు బిఎంఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యం తో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరాలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమాలలో బిఎంఆర్ చారిటబుల్ ట్రస్టు సహకారం తో శిక్షణ పొందిన క్రీడాకారులకు ఫుడ్బాల్ బూట్లు బనీన్లు నిక్కర్లు పంపిణీ చేశారు. ఫుట్ బాల్ క్రీడ శిక్షకుడు నవీద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అంతర్జాతీయ సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారులు చెన్నై విశ్రాంత ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్ మహీంద్రా (మను)పాల్గొని స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. సీనియర్ ప్లేయర్ కిరణ్ శిక్షణలో అరవపాలెం గ్రౌండ్లో ఒక శిబిరం మరియు దీపక్ శిక్షణలో బేతనిపేట రైల్వే గ్రౌండ్ లో రెండవ శిబిరం జరిగినది.ఇంకా ఈ కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బర్నర్డ్, బిఎంఆర్ యువ సేన అధ్యక్షులు సమీఉల్లా, వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు స్వజన్ రాజ్, పిఈటి మార్క్,పోలీస్ కానిస్టేబుల్స్ రాజన్ బాబు, రవీంద్ర, రవికాంత్ సీనియర్ క్రీడాకారులు సునీల్, గౌస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రపై ప్రజల్లో మరింత అవగాహన అవసరం



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు జిల్లా అధికారుల సూచనలతో కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సోమవారం యోగాంధ్ర ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో ఒక భాగం కావాలన్నారు. యోగా చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని యోగాపై మరింత అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. యోగాపై ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. కోవూరు పురవీధుల్లో ఈ ర్యాలీ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్, సచివాలయ, వెలుగు, పంచాయతీ కార్యాలయాల ఉద్యోగులు , తదితరులు ఉన్నారు.

## సమస్యలను ప్రజావేదికలో పరిష్కరిస్తాం



**కొడవలూరు, జూన్ 9 ప్రభాతవార్త :** మండల ప్రజలు పలు సమస్యలపై సోమవారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంకు చేరుకొని అర్జీలు అందించినట్లు తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి తదుపరి తగిన చర్య తీసుకుంటామన్నారు. అనంతరం పలు శాఖ అధికారులతో పలు అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం వీఆర్వోలతో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి ఎక్కడైనా సరే పేద ప్రజలకు ప్రభుత్వం అందజేసే రేషన్ సరుకులను పక్కదార పట్టించినట్లయితే అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై జిల్లా ఆదేశాలతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు. వేగవంతంగా పంట శిస్తు వసూలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సారంగపాణి, పలుశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ వ్యవస్థకు గుర్తింపు తెచ్చిన బాంబే టైలర్స్ బక్షు భాయ్



**కావలిరూరల్, జూన్09 ప్రభాతవార్త :** అంకితభావంతో ఎంతోమందిని టైలర్స్‌గా తయారుచేసి టైలర్స్ వ్యవస్థకు మంచి గుర్తింపు తెచ్చిన బాంబేటైలర్స్ అధినేత బక్షు భాయ్ అని పలువురు కొనియాడారు. కావలి వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీస్ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మొగల్ సలీమ్‌బేగ్ ఆధ్వర్యంలో ఆయన తండ్రి బక్షు భాయ్ పేరుమీద యూటీఎఫ్ అధ్యక్షులు ఎస్‌కె ముజీబ్ అహ్మద్ అధ్యక్షతన కావలి రెడ్‌క్రాస్ భవనం నందు ఆదివారం రాత్రి వివిధ విభాగాలలో అంకితభావంతో సేవలందించిన పలువురికి మెమెంటోలు అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి న్యూ బాంబే టైలర్స్ విశిష్ట సేవాపురస్కారాలను అందచేయడం జరిగింది. టైలర్స్ విభాగంలో విజేత టైలర్స్ రమేష్, వైయస్ టైలర్స్ వైయస్ శ్రీహరి, జిలాని, ఫక్రూలకు, కావలి రెడ్‌క్రాస్ నుండి ప్రతిష్ఠాత్మక భారత రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన బీద లక్ష్మానంద, 82 సార్లు రక్తదానం చేసిన కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్‌లకు సామాజిక సేవ, విద్యావిభాగంలో కావలి రోటరీక్లబ్ అధ్యక్షురాలు స్వర్ణలత, ఉపాధ్యాయురాలు జి.కళ్యాణిలను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. బక్షుభాయ్ గతంలోనే మొక్కలు నాటడం, వాటిని పెంచడం తదితర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలియచేశారు. ఆయన కుమారుడు మొగల్ సలీమ్‌బేగ్ తండ్రి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియచేశారు. ఈ సందర్భంగా పేద మహిళలకు దాతల సహకారంతో 2 కుట్టుమిషన్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాష, జనవిజ్ఞానవేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ హరినారపరెడ్డి, వ్యాపారవేత్త అంకిరెడ్డి రమేష్‌రెడ్డి, విశ్రాంత పిడి కోటేశ్వరమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలికొండ శారద, డిగ్‌జామ్ టైలర్స్ రఫి, రాయిపాటి దిలీప్‌కుమార్, సిరాజ్ బేగ్, ఎంవి ప్రసాదరావు, జమీర్, రఫి, కరీముల్లా, బక్షుభాయ్ కుటుంబసభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగ యోగాంధ్ర ర్యాలీ




**జలదంకి, జూన్9, ప్రభాతవార్తః** సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కొల్లా బత్తల కార్తీక్ యోగాంధ్ర ర్యాలీకి ఇచ్చిన పిలుపును జలదంకిలో అధికారులు ఎందుకనో లైట్ తీసుకున్నారు.ఉదయం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణనుంచి ప్రారంభమైన ఈర్యాలీపట్టుమని పదినిముషాలుకూడ సాగకపోవడం గమనార్హం.వార్డు సచివాలయాల స్థాయిలో ర్యాలీలు నిర్వహించాలని ,దీనిలో స్థానిక ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నది కలెక్టర్ గారి ఆదేశం అయితే జలదంకిలో మాత్రం పంచాయతి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి మాత్రమే పాల్గొనడం అందరిని ఆశ్యర్య పరచింది.దానికితోడు ఎంపిడిఓతోపాటు సూపరనెంట్ కూడా లేకపోవడం ఎంతో వెలితిగ కనిపించింది.ఇఒపిఆర్అండ్ఆర్‌డి ఎస్ మహేశ్వరి,పంచాయతి కార్యదర్శి,పంచాయతిరాజ్ ఎఇ వాణి, ఆర్‌డబ్లుఎస్ ఎఇ మసూద్‌లు పాల్గొన్నారు.కొద్దిమంది అంగన్‌వాడీ టీచర్లు,వెలుగుకు సంబందించి ఒకరిద్దరే హాజరయ్యారు.అదికూడ యోగాంధ్ర నినాదాలు లేకుండ ఎంపిడిఒ కార్యాలయంనుంచి కెయురోడ్ మీదు కొద్దిదూరం ర్యాలీ సాగింది.అక్కడ చెట్టుకింద నిలబడి ఫోటోలకు ఫోజులిచ్చి వెనుతిరిగారు.ఈపరిణామంపై అందరు పెదవివిరిచారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగ తీసుకొని ఈనెల 21వతేది అంతర్‌జాతీయ యోగాంధ్ర దినోత్సవాన్ని తలపెడితే దానిని మరింత భాద్యతగ తీసుకొని అందరిని భాగస్వాములు చేయించాల్సిన అదికారగణం ఇలా మమ అనిపిస్తు చేతులు దులుపుకుంటే లక్ష్యం ఏవిదంగ నెరవేరుతుందని సర్వతావిమర్శలు వినవస్తున్నాయి.అంతేకాకుండ మండలంలో వార్డు సచివాలయాల పరిదిలో కొన్ని గ్రామాలలోఅంతంత మాత్రంగానే చేపట్టారని టాక్‌కూడ వుంది మరి అదికారులలో ఆశక్తిలేని అంతర్‌జాతీయ కార్యక్రమ లక్ష్యాలు ఎలా నెరవేరుతాయో వేచి చూడాల్సిందేనని జలదంకి ప్రజలు అంటుండడం విశేషం.

## తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలి... మాతృ, శిశుమరణాలు నివారించాలి...



**కావలి, జూన్09 ప్రభాతవార్త :** తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, మాతృ మరణాలు, శిశు మరణాలు నివారించాలని డాక్టర్ రామ్‌సెంటర్ బాధ్యులు తెలిపారు. సోమవారం కావలి డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ, వెంగళరావునగర్ అర్బన్ హెల్త్‌సెంటర్‌ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద గర్భవతులకు, బాలింతలకు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, పిహెచ్‌సి వైద్యులు ఎం.మహేష్, తదితరులు పాల్గొని మాట్లాడారు. క్రమంతప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భవతులు డాక్టర్ల సలహాలు పాటించాలన్నారు. తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం ఉద్దేశమన్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో ఐరన్‌ఫోలిక్ సిరప్‌లు, క్యాల్షియం, విటమిన్స్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఎం .మాలకొండారెడ్డి, కమ్యూనిటి ఆర్గనైజర్ ప్రసాద్, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.


గ్రామ పంచాయితీ కార్యాలయము, కొరుటూరు

ఇందుకూరు పేట మం॥, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.04/2025 తేది. 30.05.2025

టెండరు ప్రకటన

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట మండలము కొరుటూరు గ్రామ పంచాయితీ ఏరియాలో 2025-26 సంవత్సరమునకు గాను తే :01-04-2025 ది నుండి తే:31-03-2026 ది వరకు గ్రామ పంచాయితీ నందు వివిధ సేవలు నిర్వహించుటకు దండోరా మూలముగా టెండర్ దాఖలు చేయువలెనని తేది 30-05-2025 దిన తెలియపరచడమైనది. సదరు సేవల మీద సిబ్బందిని పంపుటకు ఆసక్తి ఉన్న కాంట్రాక్టర్లు గ్రామపంచాయితీ నందు టెండర్ దాఖలు చేయవలెను సదరు టెండర్ దాఖలు తేది: 16-06-2025 ఉదయం 10.00 గం నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. మరియు అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షం నందు సీల్డు టెండర్లు తెరువబడును. ధాఖలు చేయువారు ఈ క్రింది తెలిపిన విధముగా నిర్ణీత ధరావత్తు పంచాయితీ కార్యాలయములో చెల్లించి తగు రశీదు పొంది,టెండరును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన నిబంధనలు మరియు వివరములు కార్యాలయ పని వేళలందు వచ్చి తెలుసుకోవచ్చును. గ్రామ పంచాయితీ కి సిబ్బందిని ప్రతిరోజు పంపవలెను షరతులు వర్తించును పై టెండర్లు ఆమోదం తెలుపుటకు తుది నిర్ణయం పంచాయితీ వారిది. టెండరు తేదిన ప్రభుత్వం వారు సెలవుగా ప్రకటించిన యెడల మరునాటి రోజు కార్యాలయం పని వేళలో స్వీకరించబడును.

| వ.నెం. | వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | పంపు ఆపరేటర్లు (4) | 100/- |
| 2 | తాత్కాలిక ఎలక్ట్రిషియన్ ఆపరేటర్ (1) | 100/- |
| 3 | స్వీపర్లు (3) | 100/- |

సం/- టి.శివజ్యోతి, పంచాయితీ కార్యదర్శి, కొరుటూరు గ్రామ పంచాయతీ

ఇందుకూరు పేట మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా


## సియోనుపురం పక్కన తవ్వుతున్న రొయ్యల గుంటలను నిలుపుదల చేయాలి



**కావలిరూరల్, జూన్ 9 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితీ సియోనుపురం గ్రామం పక్కనే తవ్వుతున్న రొయ్యల గుంటలను నిలుపుదల చేసి ఇందిరానగర్, సియో నుపురం గ్రామప్రజలను కాపాడాలని సోమవారం కావలి మండల తహశీల్దారు శ్రావణ్‌కుమార్‌కు ఇందిరానగర్, సియోనుపురం గ్రామస్తులు వినతి పత్రం అందచేసి మాట్లాడారు. తుమ్మలపెంట పంచాయితీ ఇందిరానగర్ గ్రామానికి చెందిన పామంజి గోవిందు, ఇందిరానగర్ నందు రొయ్యలగుంటలు వేసుకోవడానికి గుంటలు తవ్వుతున్నారని సియోనుపురంకు వంద అడుగుల దూరంలో రొయ్యలగుంటలు వేసుకోవడానికి గుంటలు తవ్వుతున్నారని ఈ గుంటలలోకి ఉప్పునీరు నిల్వ ఉండడం వలన మంచి నీరుకు బదులు ఉప్పునీరు గ్రామాలలోని బోర్లకు, బావులకు వస్తుందని తెలియచేశారు. రొయ్యల చెరువు గుంటల సాగుదారులకు ఎంత చెప్పినా వినకుండా సమాధులను కూడా చూడకుండా తవ్వుతున్నారని, సమాధులు కుంగిపోతున్నాయని తెలియచేశారు. ఈ రొయ్యల గుంటలు దాదాపు 12 అడుగుల లోతు తవ్వడం వలన ఆ గుంటలలో నీరు ఉన్నట్లయితే పొరపాటున పిల్లలు పడే ప్రమాదం ఉందని తెలియచేశారు. ఇందిరానగర్, సియోనుపురం రెండుగ్రామాల ప్రజలు రొయ్యల సాగుదారులకు ఎన్నిసార్లు చెప్పినా మాటవినడంలేదని తెలియచేశారు. పామంజి గోవిందు రొయ్యలగుంటలు వేయడం వలన మిగిలినవారు కూడా గ్రామాల చుట్టుపక్కల రొయ్యల గుంటలు వేయడం జరుగుతుందని తెలియచేశారు. కావలి మండల తహశీల్దారు శ్రావణ్‌కుమార్ రెండుగ్రామాల చుట్టుపక్కల రొయ్యలగుంటలు వేయకుండా చర్యలు చేపట్టాలని తెలియచేశారు. ప్రస్తుతం రొయ్యలగుంటల కోసం తవ్వుతున్న పామంజి గోవిందుపై తక్షణం చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్, సియోనుపురం గ్రామస్తులు కె.కృపానందం, ఇర్మియ, కె.రాజు, తిమోతి, బి.దావీదు, బి.ఇస్సాకు, కె.ప్రేమసాగర్, పి.యాకోబు, కె.బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది; యంపిడిఓ ప్రత్యూష



**కలిగిరి, జూన్09, ప్రభాతవార్త;** ఉపాది కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన కచ్చితమైన కొలతల ప్రకారం పనులు పూర్తిచేసి కూలీలు పొందవలసి ఉంటుందని కలిగిరి యంపిడిఓ ప్రత్యూష తెలిపారు. సోమవారం కలిగిరి చిన్న చెరువు, పెద్ద చెరువులో ఉపాది కూలీలు పనిచేస్తున్న పనులను యంపిడిఓ పరిశీలిం చారు. అదేవిదంగా కూలీలకు అందుతున్న సౌకర్యాలు తాగునీరు తదితర అంశాలపైశిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కూలీల మష్టరును పరిశీలించారు. ఉపాదికూలీలు చేస్తున్న పనులను పరిశీలించి వారికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. యంపిడిఓ వెంట ఉపాది శిబ్బంది ఉన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంపై ర్యాలీ




**కలిగిరి, జూన్ 9, ప్రభాతవార్త;** భారత ప్రదాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కలిగిరి మండలంలో యో గాంధ్ర కార్యక్రమంపై సోమవారం ర్యాలీ కార్యక్రమం జరిగింది. మండలంలోని అన్నిపంచాయితీలలోనూ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యంపిడిఓ ప్రత్యూష మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ప్రజల్లో అవగాహన ఏర్పడుతుందని భావితరాలకు సైతం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అన్ని పాఠశాలల్లో, అన్నిపంచాయితీలలోనూ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడమే కాకుండా ప్రతి ఇంటికీ ఈ కార్యక్రమం చేరాలన్నారు. కలిగిరి మండల కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## లుంబిని విద్యార్థులకు ఇన్‌చార్జి కలక్టర్ చేతుల మీదుగా అవార్డులు

**చేజర్ల జూన్ 9 ప్రభాతవార్త :** చేజర్ల మండలం లుంబిని పాఠశాల విద్యార్థులకు సోమవారం నెల్లూరు లోని కస్తూరిబా గార్డెన్స్ లో షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులు ఇన్‌చార్జి కలక్టర్ కె.కార్తిక్ చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. లుంబిని పాఠశాల విద్యార్థులు షేక్.అఫ్రీన్‌తాజ్, ఎం లహరి, యు అనూషా, వివి సాయి చరణ్,ఎన్.నిఖిత, ఎం సాయి రోహిత్,ఎం. విద్యాస్వరూపిణి, విద్యార్థిని, విద్యార్థులకు 20 వేల రూపాయాలు నగదు మెమోంటోలు జాయింట్ కలెక్టర్ చేతులు మీదుగా అందుకున్నారు. విద్యార్థులు షైనింగ్ ప్రతిభా అవార్డులు అందుకున్న నేపద్యంలో లుంబిని పాఠశాల యాజమాన్యం, బి రామయ్య హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలపట్ల అనుచితంగా ప్రవర్తించినవారిని కఠినంగా శిక్షించాలి



**కావలి, జూన్09 ప్రభాతవార్త :** రాజధాని మహిళలపట్ల అనుచితంగా ప్రవర్తించి, అవమానించినవారిని కఠినంగా శిక్షించాలని కావలి పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం డిమాండ్ చేశారు. సోమవారం కావలి డీఎస్పీ శ్రీధర్‌ను టిడిపి మహిళలతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సాక్షి ఛానల్ మేనేజ్‌మెంట్, జర్నలిస్ట్ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులను కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. ఈ ఛానల్ వేదికగా కేయస్ఆర్ లైవ్‌షోలో భాగంగా రాష్ట్రరాజధాని అమరావతి మహిళల గౌరవమర్యాదలకు భంగం వాటిల్లేలా అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. వారిపై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఛానల్‌లో రెచ్చగొట్టే విధంగో ట్రోల్స్ చేయడం, అమరావతిలోని ప్రజలే కాకుండా రాష్ట్రంలోని మహిళల మనోభావాలు దెబ్బతిన్నాయని, దీనివల్ల మహిళాలోకం అసహనానికి గురైందని ఆమె తెలిపారు. అమరావతి రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మహిళలు పాల్గొన్నారు.

## జనసేన నేత సిద్దు కుమారుడు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే



**కావలి, జూన్09 ప్రభాతవార్త :** కావలి జనసేనపార్టీ సీనియర్‌నేత సిద్దు కుమారుడు అభినవ్ భగత్ సిద్ధార్థ్ మొదటి సంవత్సరం జన్మదిన వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కావలి లేక్‌వ్యూ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన జన్మదిన కేక్‌ను ఎమ్మెల్యే దగుమాటి కట్‌చేశారు. అందరికి పంచిపెట్టారు. సిద్దు కుమారుడు అభినవ్ భగత్ సిద్దార్థ్‌ను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కావలి డీఎస్పీ పి.శ్రీధర్, టిడిపి రాష్ట్రకార్యదర్శి, మాజీ ఎఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్రలీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కండ్లగుంట మధుబాబునాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, జనిగర్ల మనోహర్‌యాదవ్, తిరివీధి ప్రసాద్, ఏగూరి చంద్రశేఖర్, బుర్లా శ్రీధర్‌రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగాదినోత్సవ ర్యాలీని నిర్వహించిన కమిషనర్

**కావలి, జూన్09 ప్రభాతవార్త :** 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం యోగాంధ్ర ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కావలి పట్టణ పురవీధుల మీదుగా సాగింది. యోగాపై అవగాహన కల్పించారు. యోగా వల్ల ఆరోగ్యం బాగుంటుందని, ప్రతిఒక్కరూ యోగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## వ్యాళీవాహనంపైన ఆత్మారామస్వామి వారు



**సంగం జూన్ 9 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు వ్యాళీవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని వివిధ పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. ఉభయకర్తలుగా కామాబత్తిన మల్ల య్య సన్స్, కీర్తిశేషులు పప్పుసాంబయ్య, కామాబత్తిన వెంకటే శ్వర్లు, పబుబ్బ హజరతయ్య, కామబత్తిన పెదవెం కయ్య, సిరందాసు వెంకటేశ్వర్లు, కామాబత్తిన వెంకటశేషయ్య, కామాబత్తిన పెంచలయ్య వ్యవహారించారు. పూజా కార్యక్రమాలు అర్చకులు వేదగిరి సత్యనారాయణా చార్యులు, రాజ్‌కుమార్ నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ వరప్రసాద్ పర్యవేక్షించారు.

## ప్రేగు ఆరోగ్యంగా ఉంటే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉన్నట్లే




**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త-వైద్యం :** శరీరంలోని అనిన అవయవాలు ఆరోగ్య ంగా ఉండాలంటే ప్రధానంగా ప్రేగు ఆరోగ్యంగా ఉండాలని, ప్రేగును ఆరోగ్య ంగా ఉంచుకుంటే శరీరం మొత్తం ఆరోగ్య ంగా ఉంటుందని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ కే.శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రేగు యొక్క ప్రాముఖ్యత, జీర్ణ సంబంధిత సమస్యలు, చికిత్సలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మనిషి ఆరోగ్య సంరక్షణలో జీర్ణ వ్యవస్థ ఎంతో ముఖ్యమైందని అన్నారు. జీర్ణ వ్యవస్థ కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, శరీరంలోని అనేక ఇతర కార్యకలాపాలను ప్రభావితం చేస్తుందని, ప్రేగు ఆరోగ్యం అంటే మన జీర్ణ వ్యవస్థలో నివసించే బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగల్ లాంటి ట్రిలియన్స్ సూక్ష్మ జీవులు సమతుల్యంగా ఉండటమేనన్నారు. ఆహారంలోని పోషకాలను గ్రహించి వాటిని శరీరానికి అందించేందుకు మెరుగైన జీర్ణ ప్రక్రియ కావాలని అన్నారు. అలాగే మన రోగ నిరోధక వ్యవస్థలో దాదాపు 70 శాతం ప్రేగులోనే ఉంటుందని, ఆరోగ్యకరమైన ప్రేగు చెడు బ్యాక్టీరియాతో పోరాడి, రోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తుందన్నారు. ప్రేగు, మెదడు మధ్య బలమైన సంబంధం ఉంటుందని, ప్రేగులోని సూక్ష్మ జీవులు మానసిక స్థితిని ప్రభావితం చేసే సెరోటోనిన్ వంటి న్యూరో ట్రాన్స్ మీటర్ల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రేగు వాపుకు గురి కాకుండా ఉండాలంటే ప్రేగు ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రేగు ఆరోగ్యం జీవక్రియ, భరీర బరువును సమతుల్యం చేస్తుందని డాక్టర్ శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. ప్రేగు ఆరోగ్యాన్ని అనేక అంశాలు ప్రభావితం చేస్తుంటాయని ప్రధానంగా ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర, తక్కువ ఫైబర్ ఉన్న ఆహారాలు ప్రేగు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయన్నారు. మితిమీరిన యాంటీ బయోటిక్స్ వల్ల ప్రేగులోని మంచి బ్యాక్టీరియా చనిపోయి దాని ప్రభావం ప్రేగు ఆరోగ్యంపై చూపుతుందని అన్నారు. అలాగే దీర్ఘకాలిక ఒత్తిడి, నిద్ర లేకపోవడం పర్యావరణ కారకాల వల్ల కూడా ప్రేగు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. ప్రేగు ఆరోగ్యంగా ఉండాలంటే ఫబర్ పుష్కలంగా ఉన్న ఆహారం తీసుకోవాలని, పండ్లు, కూరగాయాలు, తృణ ధాన్యాలు, చిక్కుళ్ల వంటి వాటిల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుందని, దాని వల్ల ప్రేగులో మంచి బ్యాక్టీరియా సమతుల్యంగా వృద్ధి చెందుతుందని వెల్లడించారు. పెరుగు, మజ్జిగ, పులియబెట్టిన ఆహారాలు వంటివి కూడా ప్రేగులోకి మంచి బ్యాక్టీరియాను చేర్చుతాయని డాక్టర్ కే.శ్రీధర్ రెడ్డి తెలియజేశారు మోతాదుకు మించిన చక్కెర పదార్థాలకు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, తగినంత నీరు తాగాలని, ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం ఇతర విశ్రాంత పద్దతులను పాటిస్తూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే ప్రేగు ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అవసరం అయితే తప్పా యాంటి బయోటిక్స్‌ను వాడవద్దని తెలిపారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో ప్రేగు సంబంధిత వ్యాధులకు అధునాతన నిర్ధారణ పరీక్షలతో పాటు వ్యాధి నివారణకు వైద్యం అందించే అనుభవజ్ఞులైన గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యుల బృందం అందబాటులో ఉందని డాక్టర్ కే.శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. ప్రేగు సంబంధిత రోగులు మెడికవర్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ప్రేగు, ఆరోగ్యకరమైన జీవితానికి పునాది అని పిలుపునిచ్చారు.

## మాజీ మంత్రి ప్రసన్నను పరామర్శించి ఎమ్మెల్సీ



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించు కోవడం విధితమే. ఈ మేరకు సోమవారం వారి నివాసంలో శాసనమండలి సభ్యులు, గూడూరు వైసీపీ సమన్వయ కర్త మేరిగ మురళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసన్న ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, కోట మండల వైసీపీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, గూడూరు వైసీపీ సీనియర్ నాయకులు రాజారెడ్డి, శశికుమార్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ శ్రీనివాసులురెడ్డిలు ఉన్నారు.

## స్వామివారికి గాదిరాజు కుటుంబం వాహనాల వితరణ



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానానికి గాదిరాజు కుటుంబ సభ్యులు రావణ , నంది వాహనాలను సోమవారం దేవాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దాతలను ప్రత్యేకంగా అభినందించి వారి గోత్రనామాలతో ప్రత్యేకంగా అభిషేక పూజలు చేయించారు. నంది వాహనాన్ని గాదిరాజు నాగేశ్వరరావు-ఉమా మహేశ్వరి, వారి కుటుంబ సభ్యులు రాజేష్ , శిరీషలు అందజేయగా.. రావణ వాహనాన్ని గాదిరాజు సుబ్బరామయ్య - శేషమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు గాదిరాజు నాగేశ్వరరావు, గాదిరాజు సుధాకర్, గాదిరాజు కళ్యాణ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చేవూరు కృష్ణప్రసాద్, నిర్మాణకర్తలు మొలకల శ్రీనివాసులురెడ్డి, గాదిరాజు చక్రవర్తి పోలుదాసు హరి, రుత్వికులు ఉన్నారు.

## వైభవంగా పోలేరమ్మ తల్లి మూడవ వార్షికోత్సవ వేడుకలు



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** కోవూరులోని గిరిజన కాలనీలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో సోమవారం మూడవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానాన్ని విద్యుద్దీపాలతో , పూలతో అత్యంత వైభవంగా అలంకరించారు. సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు పిచ్చిక మధుసూదన్‌రావు, పి. వెంకటరమణయ్య, పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు. అనంతరం ఈ ప్రాంతంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆగని చికెన్ వేస్ట్ దందా..

### - ప్రత్యేక దృష్టి సారించిన కోవూరు పోలీసులు



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు తీవ్రస్థాయిలో విఘాతం కలిగించి పరిసరాలను దుర్వాసన వెదజల్లుతున్న చికెన్ వేస్ట్ అక్రమ రవాణా చాటుమాటుగా కొనసాగుతూనే ఉంది. ఇటీవల కాలంలో కోవూరు పోలీసులు ఈ చికెన్ వేస్ట్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి రెండు వారాల వ్యవధిలో ఆరు చికెన్ వేస్ట్ వాహనాలను సీజ్ చేసి వాటిపై కేసు నమోదు చేశారు. ప్రధానంగా ఈ చికెన్ వేస్ట్ అక్రమ రవాణా, చెన్నై, బెంగుళూరు నుంచి కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున పోతిరెడ్డిపాలెం ప్రాంతాలకు వస్తున్న చికెన్ వేస్ట్ వాహనాలను కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, పోలీసులు ఈ వాహనాలను సీజ్ చేసి కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు వాహన డ్రైవర్ సతీష్‌పై కేసు నమోదు చేయించారు. అనంతరం ఈ చికెన్ వేస్ట్‌ను పెన్నానది ప్రాంతంలో గొయ్యి తీసి అందులో పూడ్చేలా చర్యలు చేపట్టారు. కోవూరు నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలో కూడా చికెన్ వేస్ట్ రవాణా జరగరాదని, ఇది వరకే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సంబంధిత పోలీస్, మత్స్యశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం చేపలు సాగుచేసే వారు చికెన్ వేస్ట్ కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగాకోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, తెలిపారు.

## రావణ సేవ అలంకారంలో ఆదిదేవుడు



**కోవూరు, జూన్ 9ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు రావణ సేవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరు బలిజ సంఘం వారు వ్యవహరించారు. అంతకుముందు దేవస్థానంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బి. నరసింహం, లక్ష్మి దంపతులు వ్యవహరించారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 మార్గదర్శకాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

### - వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్ వై.ఓ నందన్, అధికారులు



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 9 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 మార్గదర్శకాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం ప్రారంభించి అన్ని జిల్లాల ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనకు అవసరమైన ప్రణాళికలను అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లలో పేదరికం లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. 2047 నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్కు, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రైన్యూర్, ప్రజలు ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యంతో పి ఫోర్ పథకాన్ని అమలు చేసి రాష్ట్రంలో ఆర్థిక సుస్థిరతను సాధించడం లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 నిర్దేశించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, ఎస్ ఈ రామ్మోహన రావు,సి పి. హిమబిందు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శేషగిరిరావు, విజన్ టీం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టరేట్‌ను స్వీకరించిన అందే శ్రీనివాసులు




**నెల్లూరు,జూన్9 ప్రభాతవార్త-విద్య :** నగరంలోనిస్థానిక ఎస్‌విఆర్ విద్యాసంస్థల అధినేత అందేశ్రీనివాసులు డాక్టరేట్‌ను అందుకున్నారు. ఇంటర్నేషనల్ అచీవ్‌మెంట్ అవార్డ్స్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి , రియల్‌బుక్ ఆఫ్‌వరల్డ్ రికార్డ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తమిళనాడులోని హోసూరులో నిర్వహించిన వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన ప్రముఖులకు డాక్టరేట్‌ల ప్రధానంలో నిర్వాహకులు అందే శ్రీనివాసులు కు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అందే మాట్లాడుతు గత 25 సంవత్సరాలుగా విద్యావేత్తగా, సామాజ సేవకునిగా , ప్రజలను చైనత్య వంతులను చేసిన సేవలకుగానూ తనకు డాక్టరేట్‌ను ప్రధానం చేయటం జరిగిందని, ఇది తమకెంతో సంతోషదాయకమన్నారు. సామజసేవ చేయటం తనకెంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఇతరులకు కూడా వారి వారికి ఉన్నంతలోనే ఇతరుకలు సేవ చేయ్యాలని కోరారు. 25 ఏళ్ల ప్రస్థానంలో తనకు సహకరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సహాయ న్యాయనిర్ణేత జె.హరిదాస్, కరాటే శ్రీనాద్ , ఎస్‌బి.చబ్బి, బిఎస్.అంగడి, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిలో 13 వవార్డులో యోగాంధ్ర ర్యాలీ




**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం 13 వవార్డులో 5 వస చివాలయం పరిధిలో యోగాంధ్ర ర్యాలీ ని నిర్వహించారు.ఈ కార్యక్రమం కౌన్సి లర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ నేతృత్వ ంలో నిర్వహించారు. ఈకార్య క్రమానికి ము ఖ్యఅతిధిగా జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ ,నెల్లూరుదయాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.ఈసందర్భంగా పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు యోగా అనేది ఇప్పటి ప్రక్రియ కాదని రుషుల నుండి మనకు సంక్రమించిన గొప్ప వరమని ఆయన కొనియా డారు.ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివా లయం సెక్ర టరీకృపాకరం,చలపతిరావు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్,టిడిపినాయకులు రాజేష్‌తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రషాన్ని అభివృద్ధిపథంలో నడపడమే చంద్రబాబు ధ్యేయం మ్మెల్యే



**కావలి, జూన్09 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడపడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను కావలి ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ, అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047వ సంవత్సరానికి వంద సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్నటువంటి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి, ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాలపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికవ్యవస్థ, విద్యావిధానం, పారిశ్రామికప్రగతి అన్నింటిని కలగలిపితే భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో నిలిపేందుకు ఈ రోజున లాంఛనంగా స్వర్ణాంధ్రప్రదేశ్ ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కూడా ఈ రోజున ఒక డాక్యుమెంట్ రూపొందించారన్నారు. ఈ డాక్యుమెంట్‌లో దాదాపు పది అంశాలు, పదిరాకలైనటువంటి పారామీటర్స్‌ను తీసుకుని భవిష్యత్తులో ఏ విధంగా ప్రతి డిపార్టుమెంట్‌ను అభివృద్ధిచేస్తే 2047వ సంవత్సరానికి ఇది స్వర్ణాంధ్రప్రదేశ్‌గా ఏర్పడుతుంది అన్న విషయాలపై అధ్యయనం చేస్తున్నారన్నారు. ఏ విధమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయాలి, ప్రజల మనోభావాలు, మనస్తత్వాలు ఎలా మార్చాలి, ప్రజల అవసరాలు ఎలా చూడాలి, అన్నింటిని కూడా ఈ రోజున కావలి ఆర్డీఓ ఆధ్వర్యంలో, కావలి నియోజకవర్గంకు సంబంధించిన డాక్యుమెంట్‌ను తయారుచేస్తున్నందుకు ఆర్డీఓ, వారి బృందానికి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో పారిశ్రామికవాడ ప్రగతికి, ఎయిర్‌పోర్ట్‌లకు, హార్బర్, రామాయ పట్నం పోర్టు ఇలా అన్నింటిని అనుసంధానం చేసుకుంటూ ఇండస్ట్రీ, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్ పరంగా కావలి ప్రగతిపథంలో ముందుకు పోవడానికి మంచి డాక్యుమెంట్ తయారుచేస్తారని వారిని కూడా ఎమ్మెల్యే దగుమాటి అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## జీవికె ఇంటర్నేషనల్ పాఠశాల అనుమతులు రద్దుచేయ్యాలి



**నెల్లూరు,జూన్9 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్ధానిక కేవిఆర్ సెంటర్‌లోని కస్తూరిభా గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన జివికె ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతూ ప్రజలను దోచుకుంటుందని వెంటనే ఆ పాఠశాల అనుమతులు రద్దుచేయ్యాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సునీల్ డిమాండ్ చేశారు. సోమవారం స్ధానిక పాఠశాల ఎదుట ధర్నాందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కనీసం పూర్తిస్థాయిలో ప్రభుత్వం అనుమతులు తీసుకోలేదని, పుస్తకాల పేరుతో, యూనిఫాంల పేరుతో నిభందనలకు విర్దుంగా అధికంగా నగదు వస్లూల్లుచేస్తున్నారన్నారు. ఈ పాఠశాల అనుమతులు , అడ్మిషన్లప్రక్రియపై జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు స్పందించక పోవటం విచారకమన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి జివికె పాఠశాల అనుమతులు రద్దుచేయ్యాలని, కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే.షారూక్, ఆశీర్వాదం, నవీను, పూజిత్, పవను, హర్ష, వంశీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివసాయి జూనియర్ కళాశాల విద్యార్దికి ప్రతిభా అవార్డు



**నెల్లూరు కల్కట్రేట్ జూన్ 9 ప్రభాతవార్త :** 2025 వ సంవత్సరంలో జరిగిన ఇంటర్ మీడియట్ పరీక్షలలో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయాలు నగదు సర్టిఫికేటు, గోల్డ్ మెడల్,షైనింగ్‌స్టార్ అవార్డు పేరుతో సోమవారం జాయింట్ కలక్టర్ కార్తీక్ చేతుల మీదుగా కలువాయి శ్రీశివసాయి జూనియర్ కళాశాల విద్యార్థి గురునాధం జయశేఖర్ ఈ అవార్డును కస్తూరి బా కళాక్షేత్రం నందు నిర్వహించిన కార్యక్రమంలో అందుకున్నారు. అదే విధంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బివిఎన్ జడ్‌పి హైస్కూల్ విద్యార్థికి సిహెచ్ సంతోష్ కి జాయింట్ కలక్టర్ కార్తికేచేతులు మీదుగా అవార్డు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,శాసనసభ్యులు ప్రశాంతిరెడ్డి,కావ్య కృష్ణారెడ్డి, నగర మేయర్ స్రవంతి జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ బాలాజి రాజా, ఎఎంఒ సుధీర్‌బాబు, ఇంటర్ మీడియట్ శ్రీశివసాయి కళాశాల ప్రిన్సిఫల్ నరేంద్రకుమార్, శ్రీనివాసులు, అద్యాపకలు, విద్యార్థిని అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి మాలేపాటి సహకారం



**దగదర్తి, జూన్ 9, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని చెన్నూరు, రంగసముద్రం, ఐతంపాడు గ్రామాల ప్రజలు సోమవారం సాయ ంత్రం మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీందర్ నాయుడుని వారి నివాసంలో కలిసి వారి సమస్యలను తెలుపు కున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఇంటి నిర్మాణాలు చేసుకోలేని స్థితిలో ఉన్నారని విన్నవించుకోగా.. మాలేపాటి రవీంద్ర నాయుడు మానవతా దృక్పధంతో వారికి సిమెంటు రేకులు అందిస్తానని తెలియజేశారు.

## గంజాయి విక్రేతల అరెస్టు



**నెల్లూరు క్రైమ్ జూన్ 9 ప్రభాతవార్త :** నిషేధిత గంజాయిని అమ్మేందుకు సిద్ధంగా ఉంచుకున్న ముగ్గురు సభ్యుల ముఠాను వేదయపాలెం పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. వివరాల్లోకి వెళితే.నాయుడుపేట పట్టణానికి చెంది న ఈతముక్కల సాయికిరణ్, నగరంలోని రామచంద్రాపురంకు చెందిన మద్దిన దిలీప్, వెంకటగిరి పట్టణానికి చెందిన లేబాకుల జనార్ధన్‌లు తమ వద్ద ఉన్న గంజాయిని ప్లాస్టిక్ ప్యాకెట్లలో భద్రం చేసి వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తల్పగిరి కాలనీలో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచుకున్నారు. ఈ సమాచారం అందుకున్న వేదయపాలెం సిఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 400 గ్రాముల గంజాయి, ఒక మారుతి ఆల్టో కారు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు వెల్లడించారు.

## వినతులు స్వీకరించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, జూన్ 9, ప్రభాతవార్త:** స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ పాల్గొని ఇలా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి వినతులు స్వీకరించారు. ఈ వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్‌పి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 88 ఫిర్యాదులు అందాయి. ఉలవపాడు పరిధికి చెందిన మహిళను నాయుడుపేట పరిధికి చెందిన సైఫుల్లాఖాన్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని ఇరు కుటుంబాలు మాట్లాడుకుని, తన నాన్న బ్రెయిన్ డెడ్ అయి హాస్పిటల్లో ఉన్నారని 18 లక్షలు నగదు తీసుకొని, తరువాత పెళ్లికి నిరాకరించారని అంతేకాకుండా అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు. గూడూరు పరిధికి చెందినటువంటి మహిళను పొదుపు గ్రూపులో ఉన్న జువీతి సునీత, పాత కక్షలు మనసులో పెట్టుకొని మారణాయుధాలతో దాడి చేశారని విచారించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కావలి రూరల్ పరిధికి చెందినటువంటి మహిళ తన కుమార్తె మే నెల నుండి ఆచూకీ తెలియలేదని, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పిపి.సింధు ప్రియ, మహిళా స్టేషన్ డిఎస్పి చెంచు రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసరెడ్డి, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.